ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

రేణుక, ఎస్‌జీటీ, జీపీఎస్, శ్రీరామ్‌నగర్

జూబ్లీహిల్స్/ ఖైరతాబాద్ : సెప్టెంబర్ 4 : ఖైరతాబాద్-2 మండలంలోని శ్రీరాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు ఎస్.రేణుక జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైంది. 2003 లో యూసుఫ్‌గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా చేరిన ఆమె 2011 నుంచి బోరబండలోని ప్రభాత్‌నగర్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల శ్రీరాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వచ్చారు. గురువారం జరుగనున్న గురుపూజోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు అందుకోనున్నారు.

ఖైరతాబాద్ జోన్ నుంచి..

సురేందర్ రాజ్‌భవన్ హైస్కూల్, స్కూల్ అసిస్టెంట్

ఖైరతాబాద్ జోన్ నుంచి పంజాగుట్ట జీహెచ్ ఎస్ నుంచి వి.సత్యనారాయణ్ (స్కూల్ అసిస్టెంట్, మ్యాథ్స్), జీహెచ్ఎస్ ఉర్దూ మీడియం చ్వార్లా జిన్సీ నుంచి మహ్మద్ వాజిద్ ఉద్దీన్ (ఎస్ఏ, మ్యాథ్స్), జీహెచ్ఎస్ రాజ్ భవన్ నుంచి ఎస్.సురేందర్ (ఎస్ఏ, ఫిజికల్ సైన్స్), జీజీహెచ్ ఎస్, ఎన్‌బీటి నగర్.. బంజారాహిల్స్ నుంచి (ఎస్ఏ, పీడి) ఎమ్. కిరణ్ కుమార్, డీబీపీఎస్.. ఖైరతాబాద్-1 నుంచి అఫ్సారీ బేగం (ఎస్ జీటీ), షేక్‌పేట్ మండలంలోని జీపీఎస్ దుర్గాభవాని నగర్ (ఈఎమ్) ఎమ్.విజయలక్ష్మి, జీపీఎస్ హకీమ్పా నగర్‌కు చెందిన అయేషా హుమేరా (ఎస్‌జీటీ) లను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు వరించాయి.

అమ్మ పనిచేసిన చోటే పంతులమ్మగా.. విజయం

వ్యవసాయ యూనివర్సిటీ : అమ్మ కూలీ పని చేసిన చోటే.. పంతులమ్మగా పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది టీచర్ విజయ. నాన్న అకాల మృతి చెందగా తల్లి ఎల్బీ నగర్, తుక్కుగూడ, కందుకూరు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తాండూరు సమీపంలోని కరన్ కోట్ (ఐసీసీ సిమెంట్) ప్రాంతాల్లో పనిచేస్తు చదివించింది. అన్న సహకారం.. అమ్మ దీవెనతో 2006 డీఎస్సీలో టీచర్ ఉద్యోగం పొందింది విజయ. తల్లి పనిచేసిన చోట్లలోనే ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించి, అందరికీ ఆదర్శంగా ఉంటూ.. కర్తవ్య నిర్వహణతో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా నిలిచింది.

ప్రభుత్వాలు వరద బాధితులను ఆదుకోవాలి

నారాయణగూడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నారగోని

విఘ్నేశ్వర కాలనీలో రోడ్లను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు, రవీందర్‌రెడ్డి

హిమాయత్‌నగర్,సెప్టెంబర్ 4 : భారీ వర్షాలతో నష్ట పోయిన వరద బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వి.జి.ఆర్. నారగోని డిమాండ్ చేశారు. బుధవారం నారాయణగూడలో ఫ్రంట్ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. వరదలతో నష్టపోయిన రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.2వేల కోట్ల నిధులను మంజూరు చేయాలన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఫ్రంట్ నాయకులు సూర్య నారాయణ, టి.వి.రాంనర్సయ్య, మామిడాల రాజు, ఆశీ ర్వాదం,లక్ష్మణ్, కె.బీ.శ్రీధర్, బోయ గోపి, విజయ, కనకదుర్గ, పరమేశ్వరి, వాసుదేవరావు, మహేశ్వర్, ఎం.గోపి రజక, రాజేందర్, మహ్మద్ ఎజాజ్, దామోదర్ గౌడ్ పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్స్ వద్ద జాగ్రత్తలు పాటించాలి

జూబ్లీహిల్స్ : వర్షాల నేపథ్యంలో రోడ్లపై గుంతలు, మ్యాన్‌హోల్స్ వద్ద ప్రజలు, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని జలమండలి డివిజన్ - 6 జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్ కోరారు. డివిజన్-6 లోని ఎల్లారెడ్డిగూడ సెక్షన్‌లోని కృష్ణానగర్, ఎస్ఆర్ నగర్ సెక్షన్‌లోని ఎస్ఆర్‌టీ కాలనీల్లో పూడికతీత పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. క్షేత్రస్థాయిలో మ్యాన్‌హోల్స్ వద్ద మరమ్మతులు చేసేటపుడు విధిగా బ్యారికేడ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ వద్ద హెచ్చరిక బోర్డులు పెట్టాలని.. లోతుగా ఉన్న ఈ ప్రాంతాల్లో వాహనదారులు, పాదాచారులు ప్రమాదాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా నీటి నాణ్యతను పరిశీలించి నీటిలో 0.5 పీపీఎమ్ క్లోరిన్ శాతం సాధారణ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. ప్రజలు ముందుజాగ్రత్త చర్యగా నీటిని వేడిచేసుకుని తాగాలని సూచించారు. ఫిర్యాదులను 155313 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో డీజీఎం వాహబ్, ఎలారెడ్డిగూడ సెక్షన్ మేనేజర్ శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

గుంతలమయంగా రహదారులు

మైలార్‌దేవ్‌పల్లి : గుంతలమయంగా మారిన రోడ్ల కారణంగా ప్రజలు వాహనాలతో ప్రయాణిస్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ డివిజన్ పరిధిలోని ప్రధాన రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ప్రజలు ప్రమాదాలబారినపడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు, కొత్త రోడ్లను వేసి సమస్యను పరిష్కరించాలని వాహనాదారులు కోరుతున్నారు.

రోడ్లపై పేరుకు పోయిన మట్టి ..

కురిసిన వర్షాలకు రోడ్లపై మట్టి పేరుకుపోయింది. వర్షం నీటితో పాటు మట్టి ఉండడంతో రహదారులు పూర్తిగా బురదమయంగా మారిపోయాయి. వీటిలో ప్రయాణిస్తున్న ప్రజలు జారి కిందపడిపోతున్నారు. అత్తాపూర్, హైదర్‌గూడ, రాంబాగ్, పాండురంగా నగర్, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, దుర్గానగర్, లక్ష్మి గూడ ప్రాంతాల్లోని రోడ్ల పరిస్థితి మరి అధ్వానంగా మారిపోయింది. అధికారులు యుద్ధప్రతిపదికన తగుచర్యలు తీసుకోవాలని ప్రజలు వెల్లడిస్తున్నారు.

ఎస్ఆర్ నగర్ సెక్షన్‌లో బారికేడ్లను పరిశీలిస్తున్న జీఎం హరిశంకర్

విఘ్నేశ్వర కాలనీలో రోడ్ల పరిశీలన

బండ్లగూడ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీల్లో రోడ్లు గంతలమయంగా మారడంతో రాక పోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు అన్నారు. బుధవారం నమస్తే తెలంగాణలో వరద తగ్గింది.. బురద నిలిచింది అన్న శీర్షికన వచ్చిన కథనానికి వారు స్పందించారు. వెంటనే విఘ్నేశ్వర కాలనీలోని రోడ్లను బీఆర్ఎస్ కార్పొరేషన్ వర్కింగ్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. వారు కాలనీ వాసులతో కలిసి కమిషనర్ శరత్‌చంద్రకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ..వానల కంటే ముందు నుంచే రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయని మండిపడ్డారు. విఘ్నేశ్వర కాలనీలో డ్రైనేజీ కోసం తవ్వివదిలి వేయడంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

మైలార్‌దేవ్‌పల్లి : జనప్రియ వద్ద ప్రమాదభరితంగా గుంత

పర్యావరణ పరిరక్షణలో మేము సైతం

ఖైరతాబాద్ : పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకు వచ్చింది. సోమాజిగూడలోని రాజ్‌భవన్ హైస్కూల్‌లో ఆర్బీఐ జీఎం అనుజ్ రంజన్, డీజీఎం జగదీశ్ కుమార్ బుధవారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేంధర్, లత, రాజు, శ్రీలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

పార్ట్‌టైం టీచర్లను విధుల్లోకి తీసుకోవాలి

ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ వలి ఉల్లాఖాద్రి

హిమాయత్‌నగర్ : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో తొలగించిన పార్ట్‌టైం టీచర్లు, సీఓఈ, అసోసియేట్స్‌లను విధుల్లోకి తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలి ఉల్లాఖాద్రీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర అన్నారు. బుధవారం ఎస్ ఎన్ రెడ్డి భవన్‌లో ఏఐవైఎఫ్ రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఉద్యోగులుగా అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పి గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణి వారిని తొలగిండం సబబు కాదని వెంటనే విధుల్లోకి డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఎన్.శ్రీకాంత్, నాయకులు లింగం,రవి,శ్రీనివాస్, మొగిలి లక్ష్మణ్, షేక్ మహమూద్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు చిన్నగోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవాణా కర్‌గౌడ్ తెలిపారు. బుధవారం చిన్నగోల్కొండ సహకార సంఘం కార్యాలయంలో 24 మంది రైతులకు గాను రూ.22. 35 లక్షల చెక్కులను స్వల్పకాలిక రుణాల కింద పంపిణీ చేసిన్నట్లు వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మంచర్ల మోహన్‌రావు, సీఈవో యాదయ్య, సిబ్బంది సురేశ్, మధుమతి, జగపతి బాబు, రైతులు కళావతి, సుదర్శన్, రవియాదవ్, ప్రవీణ్‌రెడ్డి, చెన్నయ్య పాల్గొన్నారు.

- శంషాబాద్ రూరల్

ఆలయ సిబ్బందికి వసతుల ఏర్పాటు

బోరబండ డివిజన్ సైట్-2 కాలనీలోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో పనిచేసే సిబ్బందికి పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించటానికి ఆలయ కమిటీ నిర్ణయం తీసుకున్నది. దాతల సహకారంతో అర్చకులు, వాచ్‌మెన్ల కోసం నిర్మించిన గదులపై స్లాబు పనులకు బుధవారం పూజలు చేశారు. కమిటీ అధ్యక్షుడు జి.లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ.. భక్తులు, అర్చకులు, వాచ్‌మెన్లకు కావాల్సిన సదుపాయాలను దశలవారీగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు బాలకృష్ణ, కాశీరావు, విజయ్‌కుమార్, సత్యనారాయణ, నాగరాజు, గోవింద్, ప్రసాద్, శేఖర్, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

- ఎర్రగడ్డ

బండ్లగూడ జాగీర్ మాజీసర్పంచ్ బొర్ర వెంకటేశ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కార్పొరేటర్ బొర్ర అనిత వెంకటేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు, రవీందర్‌రెడ్డి, గోపాల్ ముదిరాజ్, సందీప్, ప్రవీణ్, సంపత్ గౌడ్, వెంకట్ చారి, ఎన్.కె.సత్యనారాయణ, లంకల ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

- బండ్లగూడ

చేనేతను ప్రోత్సహించాలి

వెంగళరావునగర్, సెప్టెంబర్ 4 : శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత పట్టువస్త్ర ప్రదర్శనను నగర సామాజిక వేత్త శైలజా రెడ్డి ప్రారంభించారు. శైలజా రెడ్డి చేనేత కారుల వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేతకారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకున్నారు. భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్ లూమ్ ఉత్పత్తులకు ప్రత్యేకత ఉందన్నారు. నేటి యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఈ నెల 11 వరకు వస్త్ర ప్రదర్శన కొనసాగనున్నదని, 14 రాష్ట్రాల చేనేత కారులు, చేతిపని బృందాలు సిల్క్ హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని ఈ సందర్భంగా తెలిపారు.

నేడు పలుచోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

మణికొండ, సెప్టెంబర్ 4 : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో గురువారం పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ విచ్చేయనున్నారని తెలిపారు. గౌలిదొడ్డిలో కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు పనులు, వట్టినాగులపల్లిలోని వీకర్‌సెక్షన్ కాలనీ లో సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ, 1వ వార్డులో సీసీ రోడ్డు పనులు, క మ్యూనిటీ హాల్ పనులు, ఖానాపూర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులు, 12,13వ వా ర్డుల్లో సీసీ రోడ్డు పనులు, 13వ వా ర్డులో భూగర్భ డ్రైనేజీ, సీసీ రో డ్డు ప నులు, గండిపేట్‌లోని 13వ వా ర్డులో భూగర్భ డ్రైనేజీ, 11,13వ వా ర్డులో సీసీ రోడ్డు పనులు, కోకాపేట్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తారన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్ : కొత్తలైన్ ఏర్పాటు కారణంగా పలుచోట్ల నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పెద్దషాపూర్ సబ్ స్టేషన్ ఏఈ ఎం. సురేశ్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 11 : 30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మల్కారం, నానాజీపూర్, రామంజాపూర్ ఫీడర్ల పరిధిలోని రాయన్నగూడ, నానాజీపూర్, మల్కారం, కవేలిగూడ,రామంజాపూర్,బోటిగూడ గ్రామాల్లో సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

సృజనాత్మక చిత్రాలు.. విద్యార్థులపై చెరగని ముద్ర

శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో పెయింటింగ్స్ వేసిన సంస్థ సభ్యులతో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్, సెప్టెంబర్4 : పాఠశాల గోడల మీద వేసిన సృజనాత్మక చిత్రాలతో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు చదువుపై ఆసక్తి పుడుతుందని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాల గోడలపై ' వెల్స్ ఫార్గో ' సంస్థకు చెందిన 50 మంది వలంటీర్లు ఆకట్టుకునే పెయింటింగ్‌లు వేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి పెయింటింగ్ వేసిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. కళాకారులు వేసిన ఈ చిత్రాలు బాల్యంలో విద్యార్థులపై చెరగని ముద్ర వేస్తాయని.. భవిష్యత్‌లో కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతాయన్నారు. తానుకూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని కార్పొరేటర్‌గా ఎదిగానని తన బాల్య జ్ఞాపకాలను ఉపాధ్యాయులు.. విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా సంస్థకు చెందిన ప్రతినిధులు, కళాకారులను కార్పొరేటర్ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వైద్య శిబిరం

బంజారాహిల్స్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్‌సెంటర్, టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మొబైల్ క్లినిక్ ద్వారా ఉచిత జీర్ణవ్యవస్థ క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. కిమ్స్ సన్‌షైన్ సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ విమలాకర్ రెడ్డి నేతృత్వంలో ఈసీజీ, 2డీ ఇకో, ఆల్ట్రాసౌండ్, ఎండోస్కోపి, ఎక్స్‌రే, మామోగ్రాం, ఎల్ఎఫ్టి, సిరం క్రియాటిన్, ఆర్బీఎస్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ గౌరంగ్, డాక్టర్ దీనేశ్ రెడ్డి, మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ పి.రోహన్ రెడ్డి పాల్గొన్నారు.

- ఖైరతాబాద్

రక్షణ కల్పిస్తాం..

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 4 : దవాఖానల్లో రక్షణకు చర్యలు తీసుకుంటామని శంషాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. కోల్‌కతాలో జరిగిన దుర్ఘటన నేపథ్యంలో 24 గంటలు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. దవాఖానను పరిశీలించిన వారిలో సీఐ బాలరాజు, సామాజిక దవాఖాన ఇన్‌చార్జి పద్మలత, వైద్యులు ఉన్నారు.

హిమాయత్‌నగర్‌లో కారు బీభత్సం

పలువురికి గాయాలు.. కేసు నమోదు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 4: ఓ కారు బీభత్సం సృష్టించింది. స్వల్పగాయాలతో ఇద్దరు యువకులు బయపడ్డారు. ఈ ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. బుధవారం హైదర్‌గూడ నుంచి హిమాయత్‌నగర్ వైపు వెళ్తున్న ఓ కారు తెలుగు అకాడమీ వద్ద అతివేగంతో అదుపుతప్పి డివైడర్ పైకి ఎక్కింది. కారులో ఉన్న ఇద్దరు యువకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆ రోడ్డులో వెళ్లే పలువురు వాహనదారులను కూడా కారు ఢీకొట్టడంతో వారు కింద పడిపోయారు. నిర్లక్ష్యంగా కారు నడిపిన యువకులను వాహనదారులు చితకబాదారు. సమాచారం అందుకున్న నారాయణగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. కారులో ఉన్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

భవనంపై నుంచి కింద పడి కార్మికుడి మృతి

బండ్లగూడ, సెప్టెంబర్ 4 : నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి వ్యక్తి కింద పడి మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నలంద నగర్‌లో ఓ నిర్మాణంలో ఉన్న భవనంలో యాదయ్య (50) పనిచేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం భవనం పైకి నీళ్ల పైపును తీసుకునే క్రమంలో ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

వ్యక్తి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 4 : ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై సత్యకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బృందావన్ కాలనీ, లక్ష్మి గూడకు చెందిన డ్రైవర్ పట్లోళ్ల సిద్ధు (40) కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్నాడు. అతడు అప్పులు చేసి తీర్చలేని స్థితికి చేరుకున్నాడు. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఇంట్లో తనగదిలోని ప్యాన్‌కు ఉరివేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకోని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చరీకి తరలించామని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

భార్యను కొట్టిన భర్తకు జైలు శిక్ష

వెంగళరావునగర్, సెప్టెంబర్ 4 : మద్యంతాగి భార్యను తిట్టికొట్టిన తాగుబోతు భర్తకు న్యాయస్థానం ఏడు రోజులు జైలు శిక్షను విధించింది. రహ్మత్ నగర్‌కు చెందిన హన్మంతురెడ్డి తాగొచ్చి తన భార్యను దూషించేవాడు. అంతటితో ఆగకుండా కొట్టేవాడు. ఓపిక నశించిన ఆ ఇల్లాలు ఈ నెల 2న రాత్రి మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పెట్టి కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం నాంపల్లి 10వ స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. ఈ కేసులో హన్మంతు రెడ్డికి 7 రోజుల జైలు శిక్ష విధించడంతో అతడిని జైలుకు తరలించారు.

ట్రాన్స్‌ఫార్మర్ పక్కన చెలరేగిన మంటలు

ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఉన్న స్తంభానికి మంటలు చెలరేగాయి. ప్రగతిభవన్ ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పక్కన గతంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేశారు. బుధవారం దీనిలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే సమాచారాన్ని విద్యుత్ అధికారులకు అందించడంతో వారు లైన్‌ను నిలిపి వేసి సమస్యను పరిష్కరించారు. అధిక లోడ్ కారణంగా తరచూ.. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు వెల్లడించారు. అధికారులు శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

- మైలార్‌దేవ్‌పల్లి

PUBLIC NOTICE

General public is hereby inform that my client Mrs. Mahejabeen Fatima W/o Mudassar Ali Khan, aged about 32 years, Occupation: Housewife, R/o H.No. 2-5-36/3/A,Zim's Castle,Upperpally,Rajendranagar, Ranga Reddy District, Telangana State-500048, had entered into an Agreement of Sale for the purchase of Piece & Parcel of Open Land bearing Plot No. 77, in Survey Nos. 131, admeasuring 200.00 Sq.Yds or equivalent to 167.22 Sq.Mts situated at "Janachaitanya Housing Colony", Sai Bhavani Colony, Budwel Village, Rajendra Nagar Revenue Mandal, GHMC Limits, Ranga Reddy District, Telangana State-500048, from its lawful owner Mr.C.Raghava Reddy S/o C.Pulla Reddy, aged about 65 years, Occupation: Household, R/o H.No. 11-8-152, Kranthi Nagar,Kothapet,Saroor nagar Hyderabad, Telangana State- 500035, and paid advance sale consideration for the same, any person or persons having any kind of claim, objection, right, title, interest, claim, charge or demand in respect of aforesaid property may approach or writing the under signed with all relevant original documents within (2) days form the date of publication of this notice, lest my clients will proceed with the sale and no claims will be entertained thereafter.
Contact Details Buyer: Mahajabeen Fatima W/o. Mudassar Ali Khan,H.No. 2-5-36/3/A, Zim's Castle Upperpally, Rajendra Nagar, GHMC-500048.Mobile:9948861124, 7075209014, 7680810918.

Sd/- Md. SAMIULLAH
ADVOCATE
#4-6-18/5/6, Vasudev Reddy Nagar
Attapur, Hyderabad, Near Pillar No.137
Hyderabad-500048. Ph: 9885731864
Date: 05-09-2021
Place: Hyderabad